
# జై బాపు..జై భీమ్..జై సంవిధాన్ సక్సెస్- తరలివచ్చిన జనం





ఇల్లందు ఎన్ 45 న్యూస్: ఏఐసీసీ అగ్ర నేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున కార్గే, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ పిలుపుమేరకు జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోని మూడో వార్డు నందు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఐ డి సి చైర్మన్, ఇల్లందు నియోజకవర్గ ఇన్చార్జ్ మువ్వ విజయబాబు , ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య హాజరయ్యారు. ఈ కార్యక్రమం ప్రారంభం ముందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు, అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతం ఆలపించారు, అనంతరం కార్యక్రమంలో వారు మాట్లాడుతూ భారతదేశం నేడు విపత్కర పరిస్థితులు ఎదుర్కొంటుందిఅన్నారు. గత 10 ఏళ్లకు పైగా దేశాన్ని పాలిస్తున్న బిజెపి రాజ్యాంగాన్ని అవమాన పరుస్తూ రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ అప్రజాస్వామ్య పాలన సాగిస్తుందిఅన్నారు. రాజ్యాంగాన్ని రచించి ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా అందరికీ సమాన హక్కులు కల్పించిన రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆలోచనలను కాపాడుకుందాం అందుకే జై బాబు... జై భీమ్... జై సంవిధాన్ నినాదాలతో ఉద్యమిద్దాం అని తెలిపారు. ఈ కార్యక్రమం అనంతరం మూడో వార్డు నందు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో ఏఎంసీ తాజా మాజీ చైర్మన్లు, డైరెక్టర్లు, ఇల్లందు మున్సిపల్ మాజీ చైర్మన్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, నియోజకవర్గంలోని అన్ని మండలాల అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు, నియోజకవర్గ నాయకులు, నియోజకవర్గ మహిళా నాయకురాలు, విద్యార్థి విభాగం, ఐ ఎన్ టి యు సి నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మాజీ కౌన్సిలర్లు, నియోజకవర్గంలోని అన్ని మండలాల నాయకులు కార్యకర్తలు, ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల నాయకులు, పట్టణ మహిళా కమిటీ నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు

# ఘనంగా శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ వర్ధంతి వేడుకలు



మణుగూరు ఎన్ 45 న్యూస్: మణుగూరు మండల గౌడ సంఘం ఆధ్వర్యంలోసర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు . కార్యక్రమాన్ని సంతోష్ నగర్ గ్రామంలో దొంతగాని కరుణాకర్ గౌడ్ నివాసం లో ఘనంగా నిర్వహించారు. తొలుత సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలోగౌడ సంఘ నాయకులు గడ్డం రామ్మోహన్ గౌడ్, బుర్ర వెంకటేశ్వర్లు గౌడ్, దొంతగాని కరుణాకర్ గౌడ్, నలమాస బిక్ష మయ్య గౌడ్, మేకపోతుల వెంకటేశ్వర్లు గౌడ్, తుమ్మల మల్లేశ్వర రావు గౌడ్, చెనగోని చటర్జీ గౌడ్, చిర్రా శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ సి యు భూములను యూనివర్సిటీకే ఉంచాలి..”




మణుగూరు మణుగూరు  ఎన్ 45 న్యూస్: రాష్ట్ర లో హెచ్ సి యు భూములను ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు అప్పగించరాదని సిపిఎం పార్టీ మండల కమిటీ డిమాండ్ చేసింది ,బుధవారం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా, మణుగూరులో నిరసన తెలియజేశారు .ఈ సందర్భంగా మండల కార్యదర్శి సత్రపల్లి సాంబశివరావు మాట్లాడారు కేంద్రీయ విశ్వవిద్యాలయం కు చెందిన 400 ఎకరాల భూములను ఆక్రమణను తక్షణమే ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలన్నారు భూములు పరిరక్షణ కోసం ఉద్యమాలు నిర్వహిస్తున్న విద్యార్థి సంఘాల నాయకులను సామాజిక పర్యావరణ ప్రేమికులను అరెస్టులను తీవ్రంగా ఖండించారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు దామల్ల వెంకన్న పిట్టల నాగమణి సంకినేని వెంకటరావు బసవయ్య గుర్రం నరసయ్య హేమంతరావు తదితరులు పాల్గొన్నారు.

# 16వ వార్డులో సన్న బియ్యం పంపిణీ చేసిన ఐడిసి చైర్మన్ మువ్వ , ఎమ్మెల్యే కోరం



ఇల్లందు  ఎన్ 45 న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత సన్న బియ్యం పథకాన్ని ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డులో రాష్ట్ర ఇరిగేషన్ డిపార్ట్మెంట్ చైర్మన్ మువ్వా విజయ్ బాబు లి మరియు శాసనసభ్యులు  కోరం" కనకయ్య లి ప్రారంభించి లబ్ధిదారులకు స్వయంగా బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మరియు ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రభుత్వ సంక్షేమ పథకాల ఉద్దేశం, సామాన్యుల ఆర్థిక భారం తగ్గించడం, పేదలు సైతం పెద్దల మాదిరిగానే సన్న బియ్యం తినాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పథకాన్ని తీసుకువచ్చిందని తెలిపారు. గత ప్రభుత్వం పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని తమ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులకు 20 లక్షల మందిని రేషన్ కార్డులతో పేర్లు చేర్పించడం జరిగిందన్నారు. రూ. మూడు కోట్ల 10 లక్షల మందికి సన్నబియ్యాన్ని ఇవ్వనున్నామని తెలిపారు ఐదు లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇల్లు ఇవ్వనున్నామని తెలిపారు. ప్రజలు దొడ్డు బియ్యం సన్న బియ్యం కు వ్యత్యాసం గమనించాలని అన్నారు బడుగు బలహీన వర్గాల ప్రభుత్వం కాంగ్రెస్ ఒక్కటే అని తెలిపారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రవికుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, మాజీ మున్సిపల్ చైర్మన్ డివి, మాజీ వైస్ చైర్మన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గుడివాడ వీరభద్రం, వార్డ్ ఇంచార్జ్ ఉల్లింగ సతీష్, నియోజకవర్గ నాయకులు మండల రాము, మడుగు సాంబమూర్తి, బోళ్ళ సూర్యం, చిల్లా శ్రీనివాస్,జి రవి, లబ్ధిదారులు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ఇల్లందులో జై బాపు..జై భీమ్...జై సంవిధాన్




ఇల్లందు (అర్బన్ ఎన్ 45న్యూస్ దొడ్డ రాజు -ఏఐసీసీ అగ్ర నేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున కార్గే, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ పిలుపుమేరకు జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోని మూడో వార్డు నందు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఐ డి సి చైర్మన్, ఇల్లందు నియోజకవర్గ ఇన్చార్జ్ ' మువ్వ విజయబాబు , ఇల్లందు శాసనసభ్యులు ' కోరం కనకయ్య  హాజరయ్యారు. ఈ కార్యక్రమం ప్రారంభం ముందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు, అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతం ఆలపించారు, అనంతరం కార్యక్రమంలో వారు మాట్లాడుతూ భారతదేశం నేడు విపత్కర పరిస్థితులు ఎదుర్కొంటుంది. గత 10 ఏళ్లకు పైగా దేశాన్ని పాలిస్తున్న బిజెపి రాజ్యాంగాన్ని అవమాన పరుస్తూ రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ అప్రజస్వామ్య పాలన సాగిస్తుంది. రాజ్యాంగం ప్రకారం ప్రజాస్వామ్య




వ్యవస్థలను కాపాడుతూ, గౌరవిస్తూ పాలన చేయాల్సిన పాలకులు నేడు వ్యవస్థలను నాశనం చేస్తూ తమ ఆధీనంలోకి తీసుకొని ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాలరాస్తున్నారు. రాజ్యాంగాన్ని రచించి ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా అందరికీ సమాన హక్కులు కల్పించిన రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆలోచనలను కాపాడుకుందాం అందుకే జై బాబు... జై భీమ్... జై సంవిధాన్ నినాదాలతో ఉద్యమిద్దాం అని తెలిపారు. ఈ కార్యక్రమం అనంతరం మూడో వార్డు నందు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో ఏఎంసీ తాజా మాజీ చైర్మన్లు, డైరెక్టర్లు, ఇల్లందు మున్సిపల్  మాజీ చైర్మన్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, నియోజకవర్గంలోని అన్ని మండలాల అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు, నియోజకవర్గ నాయకులు, నియోజకవర్గ మహిళా నాయకురాలు, విద్యార్థి విభాగం, ఐ ఎన్ టి యు సి నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మాజీ కౌన్సిలర్లు, నియోజకవర్గంలోని అన్ని మండలాల నాయకులు కార్యకర్తలు, ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల నాయకులు, పట్టణ మహిళా కమిటీ నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు



# జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో ..

## ఐ డి సి చైర్మన్ మువ్వ ,ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యలకు సన్మానం





ఇల్లందు ఎన్ 45 న్యూస్: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు మూడవ బస్టాండ్ సెంటర్లో ఎమ్మెల్యే కోరం కనకయ్య అధ్యక్షతన నిర్వహించిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య సూచనల మేరకు ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ ఐడిసి చైర్మన్ మువ్వా విజయ్ బాబు కి 11వ వార్డు బండారి నాగేశ్వరరావు మహిళ కార్యకర్తలు సుజాత రాజేశ్వరి అనసూయ బృందం భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు కార్యక్రమానికి రావడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఇల్లందు నియోజకవర్గానికి ఇన్చార్జి మువ్వ విజయ్ బాబు కి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి వారి ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది. అనంతరం గౌరవ శాసనసభ్యులు కోరం కనకన్న బృందం దొడ్డ డానియల్ , డివి సార్ , జానీ , సయ్యద్ జానీ , మడుగు సాంబమూర్తి .బోళ్ల సూర్యం , చిల్ల శ్రీనివాస్ , పి నవీన్ తదితరులు పాల్గొన్నారు. మువ్వా విజయ్ బాబు మూడవ వార్డు గడపగడపకు వెళ్లి జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అంటూ ప్రచారం చేయడం జరిగింది. అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో ఇందిరమ్మ పాలనలో సన్న బియ్యం పేదలకు 16వ వార్డులోరేషన్ ఇవ్వడం జరిగింది కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీలలో ప్రజలకు సంక్షేమ పథకాలు ఇస్తూ ఇందిరమ్మ ఇండ్లు కూడా భద్రాద్రి జిల్లా



ఇల్లందు మండలం పూవెల్లి గ్రామంలో ఇటీవల రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రారంభోత్సవం చేసి పేదలకు బడుగు బలహీన వర్గాలకు నిరంతరం విశేష కృషి చేస్తూ కాంగ్రెస్ పాలనలో ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు ఇస్తూ పేదల పక్షాన ఉన్న ప్రభుత్వం తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వమేనని తెలిపినారు, కార్యక్రమంలో బండారి నాగేశ్వరరావు మహిళా కార్యకర్తలు రాజేశ్వరి బి సుజాత అనసూర్య లక్ష్మి మోహన్ రావు,జి, లక్ష్మీనారాయణ అన్వర్, జక్కుల శ్రీనివాస్ ,శేఖర్ ,గోపి, రాహుల్ ,సాగర్ , శంకర్ ,రవి కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# భీమా చెక్కు నామినీ కి అందజేత




ఇల్లందు నియోజకవర్గ ఇన్చార్జ్ ,ఎన్ 45 న్యూస్ (మనోజ్):టేకులపల్లి మండలంలోని తడికెలపూడి గ్రామంకు చెందిన మూతి లక్మయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, మృతుడు స్థానిక ఎస్బిఐ బ్యాంకు సీఎస్పీ ద్వారా గత ఏడాది ఆగష్టులో ప్రధానమంత్రి జీవన్ జ్యోతి యోజన భీమా పథకం క్రింద ఇన్సురెన్స్ చేయించాడు. లక్మయ్య అదే ఏడాది డిసెంబర్లో అనారోగ్యంతో మృతి చెందగా సీఎస్పీ నిర్వాహకుడు సురేందర్ బ్రాంచ్ మేనేజర్ దృష్టికి తీసుకెళ్లి భీమాను క్లైమ్కు పంపించి నామీనీ అయినటువంటి మృతుని భార్య మూతి లక్ష్మీకు బుధవారం టేకులపల్లి బ్రాంచ్లో రూ.2లక్షల భీమా చెక్కును బ్రాంచ్ మేనేజర్ ప్రవీణ్ రాథోడ్, సీఎస్పీల(పే పాయింట్) జిల్లా మేనేజర్ కిషోర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా సీఎస్పీల జిల్లా మేనేజర్ కిషోర్ మాట్లాడుతూ... పేదలకు ఇన్సురేన్స్పథకాలు అందుబాటులో ఉండేవిధంగా బ్యాంక్ల ద్వారా 18 సంవత్సరాల నుంచి 50 సంవత్సరాలు వరకు ప్రధానమంత్రి జీవన్ జ్యోతి యోజన భీమా పథకంలో రూ.436 చెల్లించి రూ.2లక్షలు, 18 సంవత్సరాల నుంచి 70 సంవత్సరాలు వరకు ప్రధానమంత్రి సురక్ష యోజన భీమా పథకంలో రూ.20 చెల్లించి భీమాధారుడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన, పూర్తి అంగవైకల్యం చెందిన రూ.2లక్షల వరకు ప్రయోజనం పొందవచ్చుని తెలిపారు.